


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజ్ 07


## గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు.



కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

## ఆదిలాబాద్ డిపిఆర్ఓ గా విష్ణువర్ధన్ నియామకం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**
ఆదిలాబాద్ ఇన్‌చార్జి జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్ఓ)గా ఎల్చల విష్ణువర్ధన్ బాధ్యతలు స్వీకరించిన



అనంతరం గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, డిపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పౌర సంబంధాల విభాగం పనితీరు మరింత ప్రభావవంతంగా ఉండేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

## నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**
విద్య వ్యవస్థ అభివృద్ధి చర్యలలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి పరిశీలించారు. పనుల నిర్వహణలో నాణ్యమైన సిమెంట్, ఇసుకను వినియోగించాలని, పనులలో నాణ్యత పాటించాలని తెలిపారు. తెలంగాణ సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి పరిశీలించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన విద్యుత్, మూత్రశాలలు, భోజనశాల ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం అమృత్ 2.0 పథకం ద్వారా నీటి ట్యాంకులు నిర్మించి త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని,



ఈ నేపథ్యంలో పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నాగం

- శాంతిఖని గేట్ మీటింగ్ లో
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజి రెడ్డి.

**బెల్లంపల్లి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి సంస్థను ప్రయివేట్ పరం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని, కొత్త బొగ్గు గనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించు కోకుండా ఇతర రాష్ట్రాల్లో ఖనిజాలను వెలికి తీస్తామని, రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెపుతుందని, టీబీజికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి విమర్శించారు. గురువారం రోజున బెల్లంపల్లి పట్టణం లోని శాంతిఖని బొగ్గు గని ఆవరణలో టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ జాయింట్ సెక్రెటరీ దాసరి శ్రీనివాస్ అధ్యకతన జరిగిన గేట్ మీయిటింగ్ కు రాజిరెడ్డి ముఖ్యాతిదిగా హాజరై ప్రసంగించారు. సింగరేణి కార్మికులు కష్టపడి సంస్థకు వేలాది కోట్ల రూాయల లాబాలు తీసుకు వస్తే లాభాల్లో వాటా కార్మికులకు ఇప్పించడంలో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ సంఘాలు విఫలమయ్యాయన్నారు. బెల్లంపల్లి లోని శాంతిఖని, రామగుండం లోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుల్లో భారీగా నష్టం వస్తుందని చెప్పడం దుర్మార్గ మైన చర్య అన్నారు. ఈ గనులను మూసివేందుకు సింగరేణి సంస్థ కుట్రలు పన్నుతుందన్నారు. గనులకు భవిష్యత్ ఎంతో ఉన్నప్పటికి సరైన శాంకేతిక పరింగాణాన్ని వినియోగించకుండా నష్టాలు వస్తున్నాయనడం అర్ద రహితమన్నారు. గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడుస్తున్నా మెడికల్ బోర్డు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలు కార్మికులకు సమాధానం చెప్పాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. కార్మికుల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ ప్రతిభను గుర్తించాల్సిన యాజమాన్యం కార్మికులు పని చేయడం లేదనడం అమానుషమన్నారు. తాము కార్మకులను చందాలు అడగవద్దనడం సరైంది కాదని రాజిరెడ్డి అన్నారు. గుర్తిపు కార్మిక సంఘం కార్మికుల పే షిట్ల లో చందాల



డబ్బులను రికవరీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఈ విషయంపై తాము సింగరేణి సంస్థ డైరెక్టర్ పా కు ఫిర్యాదు చేసి అడ్డు కుంటామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో కారుణ్య నియామాకాల ద్వారా 13 వేల మంది కార్మికులకు ఉద్యోగం ఇప్పించిన ఘనత కేసీఆర్ దేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల సంక్షేమం కొరకు కృషి చేయడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చి 22 నెలల్లో ఐఎన్టీయూసీ, ఎర్రజెండా యూనియన్ ఏఐటీయూసీ లు కార్మికులకు చేసిందేమి లేదన్నారు. సింగరేణి సంస్థను కాపాడేందుకు టీబీజీకేఎస్ పోరాటం చేపడుతుందన్నారు. అధికార కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు 22 నెలల కాలంలో చేసిందేమీ లేదన్నారు. ఈ గేట్ మీటింగ్ లో సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్ కుమార్, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ లు మేడిపల్లి సంపత్, మల్రాజు శ్రీనివాసరావు, చంద్రగిరి వెంకటరమణ, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రాజనాల రమేష్, సెంట్రల్ నాయకులు అనుముల సత్యనారాయణ, సంపత్ కుమార్, ట్రెసరర్ సతీష్, శాంతిఖని పిట్ కార్యదర్శి హనుమంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఐద్వా ఆధ్వర్యంలో జాతీయ మహాసభలు

## - మమతా రానా

**కాగజ్నగర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు మమతా రానా ఆధ్వర్యంలో 14వ జాతీయ మహాసభలు జనవరి 25 నుండి 28వ తేదీలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో జరుగునని. ఈ




సభలలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిందని అన్నారు. మహిళలపై హింస, వేధింపులు, హత్యలు, హత్యాచారాలు, విపరీతంగా పెరిగిపోతున్నాయి అన్నారు. అధిక ధరలు తగ్గించాలి అన్నారు. మహిళలు ఐక్యమై ఉద్యమించాలన్నారు మమతా రానా. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మమతా రానా, సుచిత్ర, కాజల్, వీణ, ఫుల్ మాల. తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా మాల మహానాడు రాక్స్

# అధ్యక్షునిగా నక్క శ్రీనివాస్ నియామకం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం బుధవారం



జరిగింది. ఈ సమావేశంలో క్యాతనపల్లి మున్సిపాలిటీకి చెందిన నక్క శ్రీనివాస్ ని మాల మహానాడు రాక్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా గౌరవ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ నక్క శ్రీనివాస్ కి అధ్యక్ష నియామక బాధ్యతలు పత్రాన్ని అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జై భీమ్ సైనిక రాష్ట్ర అధ్యక్షులు ఆసాది పురుషోత్తం దళిత సామాజిక ఉద్యమకారులు బొజ్జ శరత్, తీగల శ్రీనివాసరావు, బల్లెం లక్ష్మణ్, గజేల్లి రాజు, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# తాగిన మైకంలో భార్యను హతమార్చిన భర్త

**గుడిహత్నూర్ అక్టోబర్ 16 మేజర్ సూర్య న్యూస్:**

మండలంలోని సీతాగొంది గ్రామంలో దారుణం చోటు చేసుకుంది.తాగిన మైకంలో భార్యను హతమార్చాడు భర్త సంతోష్.గుడిహత్నూర్ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతాగొంది గ్రామానికి చెందిన



సిడాం సంతోష్ ప్రతిరోజు మద్యం తాగి ఆలస్యంగా రాత్రి తన మోటార్ సైకిల్ పై ఇంటి కి వచ్చేవాడు.ప్రతిరోజు నువ్వు మద్యం తాగి మోటార్ సైకిల్ పై రావద్దని భార్య వారించేది ఈ విషయంలో భార్య లక్ష్మిబాయి తో సిడాం సంతోష్ గొడవ పడేవాడు.అయితే ప్రతిరోజు లాగ గురువారం ఉదయం తాగి వచ్చి భార్య తో గొడవ పడి ఇంట్లో ఎవరు లేని సమయంలో భార్యను గొడ్డలితో దాడి చేయడంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు.

# పేదింటి మహిళలకు వైద్యం కోసం ఆర్థిక సహాయం

**నెన్నెల, అక్టోబర్ 16, మేజర్ సూర్య న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన దుర్గం రాజు అనే పేద మహిళ వైద్యం కోసం బెల్లంపల్లి సిఐ అనూక్ పదివేల రూపాయలు 25 కేజీల బియ్యంను గురువారం రాజు కుటుంబానికి అందజేశాడు. దీంతోపాటు స్థానిక ఎస్ఐ ప్రసాద్ 5000, ఎంపీడీవో అబ్దుల్ హై 2000, మండల ప్రెస్ క్లబ్ మూడు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సేవ చేయుటలోనే ఆనందం ఉంటుందని ప్రతి ఒక్కరు సేవ మార్గంలో నడవాలని కోరారు.



# గిరిజన గుస్సాడి ఉత్సవాలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్

**నేరడిగొండ అక్టోబర్ 16.సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో దీపావళి పండుగ సందర్భంగా గిరిజనులు (ఆదివాసీలు) గిరిజన గోండు గుడాలలో దండారి పండగ ఉత్సవాలను నియమ నిబద్ధత ఘనంగా నిర్వహిస్తారు. ఈ పండుగకు గిరిజనుల



పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ దండాలు ఈ పండుగకు గిరిజనుల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ దండారీ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బలరాం జాదవ్ మాట్లాడుతూ గ్రామాలలో గిరిజన పెద్దలు యువకులు నిర్వహించే ఈ ఉత్సవాలు భారతదేశంలో పేరు ప్రఖ్యాతలు గడిచాయని, అంతేకాకుండా ఆదివాసి బిడ్డలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చి పెడుతున్నాయని అన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అలాగే మన ఐక్యత పెరుగుతుందనిఅన్నారు. ఇటువంటి పండుగల వలన ప్రజలు ఆనందదాయకంగా ఉంటారనిఅన్నారు. మన దేశంలో ఉన్నటువంటి సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో ఎక్కడ లేవని వాటిని మనం కాపాడుకోవాలంటే ఇలాంటి ఆచార సంప్రదాయాలు పాటించాలని బలరాం జాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం జాదవ్ తో పాటు పలువురు గిరిజన నాయకులు యువకులు మహిళలు తదితరులు ఈ దండారి ఉత్సవాలలో పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలి

**భైంసా టౌన్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని సూచన మేరకు కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి



క్రమంతప్పకుండా కళాశాలకు హాజరుకావాలని కోరారు.అంతేగాకుండా ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలుపరుస్తుందని,విద్యార్థులు కళాశాలలో జరిగే తరగతులకు హాజరై మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రజనీకాంత్,చందు తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

**భీమిని,అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో ప్రతి గురువారం వార సంతలో శ్రీరామ సేవా సమితి భీమిని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో



నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం కొన సాగుతోంది, ఇప్పటికి అన్న దాన కార్యక్రం మం ప్రారంభించి 139వ వారానికి చేరుకుంద ని నిర్వాహకులు తెలిపారు,. ఈ కార్యక్రమంలో శ్రీ పోతురాజుల రమేష్, లక్ష్మణ్, సత్య నారాయనగౌడ్, నవీన్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# 42 కిలోల గంజాయి దహనం

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గంజాయి దహన కార్యక్రమంలో భాగంగాఅదిలాబాద్ జిల్లా నందు నమోదైన 18 కేసుల్లో పట్టుబడ్డ 41 కిలోల 918 గ్రాముల గంజాయిని దహనం చేసిన 21.057 కిలోల గంజాయి మొక్కలు, 20.861 కిలోల ఎండు గంజాయి. దహనం చేశారు అలాగే నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి వద్ద గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయి దహనం చేశారు ఇందులో పాల్గొన్న కమిటీ సభ్యులు అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్, సిబ్బంది.పాల్గొన్నారు.





# డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై యువతకు అవగాహన సదస్సు

**భైంసా టౌన్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సరస్వతి డిగ్రీ,డైట్ కాలేజీలో ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "డ్రగ్స్,సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు" ఘనంగా నిర్వహించబడింది.యువతలో మత్తు పదార్థాల వాడకాన్ని నివారించడం,అలాగే సైబర్ నేరాల నుండి జాగ్రత్తగా ఉండే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.ఈ




సదస్సులో పట్టణ ఎస్.ఐ. నవనీత్ రెడ్డి,ఎఎస్ఐ దేవరావు, ఇంపాక్ట్ ట్రైనర్ మరియు ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, ప్రముఖ గాయకుడు లక్ష్మణ్ తోట గారు పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు.వాడేకర్ లక్ష్మణ్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రేరణాత్మక ప్రసంగం చేసి, యువత తమ లక్ష్యాలను సాధించడానికి సానుకూల ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. లక్ష్మణ్ తోట గారు సంగీతం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే పాటలు పాడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ సంజీవ్, లెక్చరర్స్ శ్రీనివాస్ మరియు ఇతర బోధనా సిబ్బంది, డిగ్రీ మరియు డైట్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో సద్వ్యవహారం, చైతన్యం పెంపొందించాలనే ఆశాభావం నిర్వాహకులు వ్యక్తం చేశారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా కౌటాల సర్కిల్

# కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కౌతాల 16 అక్టోబర్ సూర్య మేవార్ న్యూస్**

సర్కిల్ కార్యాలయం రికార్డుల మెయింటెనెన్స్ పరిశీలన అంతర్రాష్ట్ర సరిహద్దు ఉన్న ప్రాంతాల్లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి" ు జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్ వార్షిక తనిఖీలలో భాగంగా.గురువారం జిల్లా పోలీసు అధికారి శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ కౌటాల సర్కిల్ పోలీస్



కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ఎస్పీ మొదట పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. తదుపరి సర్కిల్ కార్యాలయ పరిసర పరిశుభ్రతను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్ కేసుల వివరాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ కార్యాలయ రికార్డులను తనిఖీ చేస్తూ, ఎలాంటి కేసులు పెండింగ్‌లో లేకుండా చూడాలని, జరిగిన నేరాలను సర్కిల్ మ్యాప్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. గ్రేవ్ కేసులపై నాణ్యమైన దర్యాప్తు చేసి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మర్డర్, డౌరీ

### సాంఘిక సంక్షేమ గురుకులాలలో

# సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్సెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.



కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్సెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

### ఎమ్మార్వో ముందు స్మగ్లర్లను

# బైండోవర్ చేస్తున్న అటవీ అధికారులు

### కలప స్మగ్లింగ్ కు పాల్పడిన ఇరువురి బైండోవర్

**జన్నారం, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:** జన్నారం రేంజ్ లోని గొండుగూడ బీట్ లో నుంచి అక్రమంగా టేకు చెట్లను నరికిన జువ్విగూడ కు చెందిన జాదవ్ సుదాం, జాదవ్ దేవిదాస్ లను




అదుపులోకి తీసుకొని స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి ముందు హాజరు పరచడం జరిగిందని జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ మమత గురువారం తెలిపారు. వీరిద్దరూ గుట్టు చప్పుడు కాకుండా తమ సిబ్బంది కళ్ళు గప్పి టేకు దుంగలను అడవిలో నుంచి తరలిస్తున్నట్లు సమాచారం రావడంతోనే తమ సిబ్బందిని చూసి జువ్విగూడ లోని వారి ఇంటి ముందు రెండు విలువైన టేకు దుంగలను దాచి ఉంచడంతో పసిగట్టి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని కోణాల నుంచి విచారించి వారిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. స్మగ్లర్లను ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసిన వారిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుమారస్వామి, బీట్ ఆఫీసర్ లాలూ బాయి ఉన్నారు.

### టిజిబి అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరు

# ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

**భైంసా రూరల్,అక్టోబర్ 16,సూర్య మేజర్ న్యూస్:** భైంసా మండలం మాటేగాం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వానల్పాడు శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గణేష్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అలాగే వ్యాపారస్తులకు ముద్రలోన్, విద్యార్థులకు చదువుపై రుణాలు బ్యాంకు ద్వారా అందించబడతాయ తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మురళి,అబ్ మేడం రామలక్ష్మి,క్రాఫ్ లోన్ అధికారి కార్తీక్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజలను చైతన్య పరుస్తాం

### కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ

### 12 హామీల బాకీ కార్డు పంపిణీ

### బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్

**మందమర్రి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్** ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన 22 నెలల్లో ఒక్క హామీని నెరవేర్చలేదని, సీఎం రేవంత్ రెడ్డి గడిపే ప్రభుత్వమని, ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలను ఎప్పటి వరకు ఇస్తారో సీఎం రేవంత్ రెడ్డి గడువు చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు చేయలేదని, వారి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టడానికి, ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఒక్కరికి పంపిణీ చేస్తూ వివరించడం జరిగిందని తెలిపారు. అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడాన్నే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కర్తవ్యంగా పెట్టుకుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంతవరకు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు



ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష నుంచి లక్షన్నర రూపాయల బాకీ పడిందని, కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లో ఎండగడతామని బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ప్రభుత్వ విప్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలే ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాయని, కాంగ్రెస్ పాలనలో అబద్దాలతో రోజులు తీసుకువస్తూ సరికొత్త ఉద్యమాలకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలను గ్యారంటీలను ప్రకటించి మాయ మాటలు చెప్పి అమాయకపు జనాలను నమ్మించి మోసం చేసిందని, ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఆరు గ్యారంటీల అమలుపై నిలదీస్తూ బాకీ కార్డు ఉద్యమానికి బిఆర్ఎస్ పార్టీ పోరు బాట చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, పల్లె నర్సింగ్, రవి, సీపెల్లి సాగర్, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# స్థానిక కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్న ఎస్ పి ఎం(జే కే) యాజమాన్యం - అంబాల ఓదేలు

**కాగజ్నగర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ లో ఉన్న ఎస్ పి ఎం (జెకె) పేపర్ మిల్లులో ఎస్పీఎం కార్మిక సంఘాల ఎన్నికలను అడ్డుకుంటున్న యజమాన్యం. ఆందోళన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్, ట్రేడ్ యూనియన్ విభాగం జిల్లా అధ్యక్షులు అంబాల ఓదేలు. సిర్పూర్ పేపర్ మిల్లులో యూనియన్ల గుర్తింపు కై జరగాల్సిన ఎన్నికల ప్రక్రియను గత సంవత్సరమే ప్రారంభించిన లేబర్ అధికారులు. జే కే (ఎస్పీ ఎం )పేపర్ మిల్లు యజమాన్యం ఒత్తిడి వల్ల వెనక్కు తగ్గారు, ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడిన ఓదెలు,పక్కనే ఉన్న దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఎన్నికలు జరిగినప్పటికీ సిర్పూర్ పేపర్ మిల్లులో మాత్రం ఎన్నికలు జరగకుండా జెకె పేపర్ మిల్లు యాజమాన్యం అడ్డుకట్ట వేస్తుందని అన్నారు, ప్రభుత్వ అధికారులకు, లేబర్ అధికారులకు ఉత్తరాలు, మెమొరండాలు ఇస్తే ఎన్నికలు జరగవని, సిర్పూర్ పేపర్ మిల్లు జెకె యజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులతో పోరాటాలు చేస్తేనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఈ నెలలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించుటకు యజమాన్యం సహకరించని ఎడల పెద్ద ఎత్తున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారత రాష్ట్ర సమితి జనరల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో కార్మికులతో పోరాటాలు చేయగలమని ఓదేలు హెచ్చరించారు. కార్మికుల తరఫున మాట్లాడే గుర్తింపు సంఘం లేకపోవడం వల్ల గతంలో కార్మికులు పోరాడి



సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు రద్దు అయ్యాయని ఓదెలు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లు పునః ప్రారంభమై 8 సంవత్సరాలు కావస్తున్నా కనీస సౌకర్యమైన క్యాంటీన్ ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని, కార్మికులే టీ తయారు చేసే స్థలం వద్దకు పోయి టీ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్లాసులు కూడా కార్మికుల ఇంటి వద్ద నుండే తెచ్చుకోవటం దారుణమని ఓదెలు అన్నారు, సంవత్సర సెలవులు కూడా 30 నుండి 24 తగ్గించారని, ఆవరేజ్ గా పది శాతం ఉన్న ప్రొడక్షన్ బోనస్ ను రద్దుచేసి స్లాబ్ ల పేరిట కార్మికుల శ్రమను దోపిడీ చేస్తూ ప్రొడక్షన్ బోనస్ తగ్గించి కార్మికులకు నష్టం చేస్తున్నారని అన్నారు. మిల్లులో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని జెకె పేపర్ మిల్లు చెప్పిందే చట్టం చేసిందే శాసనంగా కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. ఆన్ డ్యూటీ లో ప్రమాదాలు జరిగిన కార్మికులకు యాక్సిడెంట్ రిపోర్ట్ రాయటం లేదని, కొన్ని డిపార్ట్మెంట్లలో ఇచ్చే సబ్బులు ,నూనె ,బెల్లం రద్దు చేశారని, 90 శాతం డిపార్ట్మెంట్లను ప్రైవేటు కాంట్రాక్టు లకు అప్పజెప్పి స్థానిక కార్మికులకు అన్యాయం చేస్తున్నారని, ఇంకా 190 మంది పర్మినెంట్ కార్మికులు గేటు బయటనే ఉన్నారని, వారు విధుల్లో చేరకముందే రిటైర్మెంట్ నోటీసులు అందుకుంటున్నారని అన్నారు. 30,40 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసిన కార్మికులకు కూడా కనీస జీతం 20 వేలు రావడం లేదని బయటి రాష్ట్రాల వారికి మాత్రం లక్షల్లో ప్యాకేజీలు ఇస్తూ లోకల్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. హక్కులు, సౌకర్యాలు అడుక్కుంటే రావని కార్మికులు కొట్లాడుతూనే వస్తాయని వెంటనే గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహణకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఓదెలు పిలుపునిచ్చారు.

# తహశీల్దార్ ఎదుట ఇద్దరి సత్ప్రవర్తన హామీ

**మందమర్రి, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్.** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు నిందితులను గురువారం పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ ఎదుట సత్ప్రవర్తన హామీ (బైండోవర్) చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ రాజశేఖర్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన పాత గంజాయి నేరస్తుడు మక్కల గంగాధర్ పై సస్పెక్ట్ షీట్ సైతం కలదని, రానున్న ఆరు నెలల కాలానికి గంగాధర్ తన నేర ప్రవృత్తిని వీడి, సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తూ మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సింగరేణి కేకే ఓసిపి స్టోర్స్ లో మంగళవారం ముగ్గురు నిందితులు దొంగతనానికి యత్నించగా వారిలో ఇరువురు నిందితులైన బావండ్లపెల్లి శివ, సెగ్యం అజయ్ లను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొని, పోలీసులకు అప్పగించడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని, అట్టి కేసులో పరారిలో ఉన్న మరో నిందితుడైన సల్ల వెంకటేష్ ను గురువారం అదుపులోకి తీసుకొని, అతనిని సైతం మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ నేర చరిత్రపై నిరంతరం పోలీసుల నిఘా కొనసాగుతుందని, నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో ఉండాలని, అనవసరంగా జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని నిందితులకు తహసిల్దార్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

